బ్యాంకు అకౌంట్ల పేరుతో మోసం

యువతుల పేర్ల మీద రూ. 25 లక్షల లోన్లు

వెంగళరావునగర్, మే 30 : బ్యాంకు అకౌంట్లు వాడుకుంటామని నమ్మించి ఇద్దరు యువతుల పేర్ల మీద లక్షల రూపాయల పర్సనల్ లోన్లు తీసుకుని మోసగించాడు. పోలీసులు కథనం ప్రకారం.. యాదగిరినగర్‌కు చెం దిన 23 ఏళ్ల యూట్యూబర్ దీవెన తన స్నేహితురాలు నవ్యజ్యోతికి నాగరాణి అనే స్నేహితురాలి ద్వారా రాజశేఖర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తనది రియల్ ఎస్టేట్ వ్యాపారమని, తన బ్యాంకు అకౌంట్ లో ఎక్కువ సార్లు లావాదేవీలు జరిపితే ఆదాయపు పన్ను ఎక్కువగా పడుతుందని, అందుకే బ్యాంకు అకౌంట్స్ ఇస్తే నెలకు రూ. 20 వేలు చెల్లిస్తామని రాజశేఖర్ వారిని నమ్మబలికాడు. రాజశేఖర్ చెప్పిన మాటలు నమ్మి దీవెన తన స్నేహితురాలు నవ్యజ్యోతికి తెలిపింది. ఇద్దరూ కలిసి బ్యాంకు ఖాతాలు ఇవ్వడానికి అంగీకరించడంతో రాజశేఖర్ వారిని మూసాపేటలోని ఒక అపార్ట్‌మెంట్‌లోని ఒక ఫ్లాట్ కు పిలిపించుకున్నాడు. అక్కడ ఐసీఐసీఐ బ్యాంకు మేనేజర్ ఉన్నాడని చెప్పి వారి ఆధార్ కార్డు, పాన్ కార్డు, సంతకాలతో పాటు ధ్రువపత్రాలను తీసుకున్నాడు. మరుసటి రోజు వారికి కొత్త సిమ్ కార్డులు ఇచ్చి యాక్సిస్ బ్యాంకు లో కూడా అకౌంట్ తెరిపించాడు. కాగా గత సంవత్సరం ఆగస్టు నుంచి ఈ సంవత్సరం మే వరకు వారికి ఎటువంటి డబ్బులు ఇవ్వలేదు. వారి ఫోన్లకు రాజశేఖర్ జవాబు ఇవ్వడం మానేశాడు. ఈ నెల 19న ఐసీఐసీఐ బ్యాంకు వారు దీవెనకు ఫోన్ చేసి మీరు రూ. 10 లక్షలు పర్సనల్ లోన్, నవ్య జ్యోతి రూ. 15 లక్షల లోన్ తీసుకున్నారని వాటిని తిరిగి చెల్లించాలని తెలిపారు. బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పీఏతో ఫిర్యాదు చేయించి ఇల్లు కూల్చి వేయించి..

- బాబా ఫసియోద్దీన్ దురాగతంపై
- స్థానికులకు రికార్డులు చూపిన అధికారులు
- సర్దార్ ఇంటి నిర్మాణం పై
- ఫిర్యాదు చేసింది బాబా పీఏ సప్తగిరే
- 'పోయిన ప్రాణం తీసుకొస్తారా' అంటూ అధికారులను నిలదీసిన స్థానికులు

వెంగళరావునగర్, మే 30 : బీఆర్ఎస్ బోరబండ డివిజన్ మైనారిటీ నాయకుడు సర్దార్ ఇంటి నిర్మాణంపై బల్దియా అధికారులకు ఫిర్యాదు చేసింది బాబా ఫసియుద్దీన్ పీఏ సప్తగిరి అని టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసీద వెల్లడించారు. శుక్రవారం బోరబండ, ఎర్రగడ్డకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు యూసుఫ్ గూడ సర్కిల్ కార్యాలయానికి వెళ్లి సర్దార్ ఆత్మహత్య పై అధికారులను నిలదీశారు. 'పోయిన ప్రాణం తీసుకొస్తారా' అని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఎవరు ఫిర్యాదు చేశారని గట్టిగా నిలదీయడంతో ఫిర్యాదు ఫైల్ ను తీసి వారికి అధికారులు చూపించారు. అందులో బాబా ఫసియుద్దీన్ పీఏ సప్తగిరి పేరున్నట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసీద తెలిపారు. ఇక నుంచి ఇటువంటి చర్యలకు పాల్పడితే పెద్ద ఎత్తున ఆందోళనకు చేస్తామని అధికారులను ప్రజలు హెచ్చరించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసీం, జూబ్లీ హిల్స్ యూత్ ప్రెసిడెంట్ ఖాలిద్, జీటీఎస్ దేవాలయ మాజీ చైర్మన్ బోడ రాంచందర్,జనరల్ సెక్రటరీ మనోజ్ యాదవ్,నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీం తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

దాబాలో కుక్.. డ్రగ్స్ దందా

రూ. 3.5 కోట్ల మత్తుపదార్థాలు పట్టివేత

సిటీబ్యూరో, మే 30 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం గచ్చిబౌలిలోని కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి కేసు వివరాలను వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన వికాస్ సోహు ఉపాధి కోసం 2019లో నగరానికి వలస వచ్చిన వికాస్ షాద్‌నగర్, రాయికల్‌లోని సంజుబాయ్ మార్వాడి దాబాలో వాచ్‌మెన్‌గా చేరాడు. వంటలు చేయడం నేర్చుకుని అదే దాబాలో కుకింగ్ మాస్టర్‌గా పనిచేయడం మొదలు పెట్టాడు. అయితే దాబా యజమాని సంజుబాయ్‌కి గంజాయి పీల్చే అలవాటు ఉండడంతో అతడికి గంజాయి సరఫరా చేయడం మొదలు పెట్టాడు. దాబాకు వచ్చే లారీ డ్రైవర్లు, ఇతరులకు సైతం అధిక ధరలకు గంజాయి విక్రయించేవాడు. ధూల్‌పేటకు చెందిన సలీం వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి తన యజమాని సహా ఇతరులకు విక్రయించేవాడు. కాగా గత నెల 28న అనారోగ్యం కారణంగా దాబా యజమాని సంజుబాయ్ మృతిచెందడంతో వికాస్ డ్రగ్స్ విక్రయాలు కొనసాగిస్తున్నాడు. గత వారం గణ్‌పత్ వద్ద నుంచి 1.5కిలోల హెరాయిన్, 750గ్రాముల ఓపీయం, 3.5కిలోల పప్పి స్ట్రా మత్తు పదార్థాన్ని, ధూల్‌పేటకు చెందిన రాజు వద్ద నుంచి 1.5కిలోల గంజాయిని కొనుగోలు చేశాడు. కొంత డ్రగ్స్ విక్రయించడంతో రూ.89,700ల రాబడి వచ్చింది. మిగిలిన మత్తు పదార్థాలు విక్రయించేందుకు యత్నిస్తుండగా సమాచారం అందుకున్న శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు షాద్‌నగర్ పోలీసులతో సంయుక్తంగా కలిసి దాబాపై దాడులు చేశారు. ఈ దాడుల్లో నిందితుడు వికాస్‌ను అరెస్టు చేసి అతడి వద్ద నుంచి రూ.3కోట్ల 5లక్షల 27వేల 700 విలువైన మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

అప్పు డబ్బులు ఇవ్వనందుకు హత్య

బండ్లగూడ, మే 30: డబ్బుల విషయంలో గొడవ జరగడంతో ఓ వ్యక్తి స్నేహితుడిని దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ లో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రోరెడ్డి వివరాల ప్రకారం.. వరంగల్ ప్రాంతానికి చెందిన సాయి కార్తీక్, పులివెందులకు చెందిన సిద్ధార్థరెడ్డి ఇద్దరు స్నేహితులు. సాయి కార్తీక్ రూ. 8 లక్షలు సిద్ధార్థ రెడ్డి వద్ద అప్పుగా తీసుకున్నాడు. డబ్బులు తిరిగి చెల్లించడంలో సాయి కార్తీక్ కాలయాపన చేస్తున్నాడు. కాగా బుద్వేల్ లో ఉంటున్న సాయి కార్తీక్ రూంలో గురువారం అర్ధరాత్రి వీరిద్దరూ మరో స్నేహితుడితో కలిసి మద్యం తాగారు. డబ్బుల విషయమై గొడవ జరిగింది. ఆగ్రహానికి గురైన సిద్ధార్థరెడ్డి సాయి కార్తీక్ పై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పోలీసులు నిందితుడు సిద్ధార్థరెడ్డిని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

మీలాంటి నేతలను క్షమించరు

(మొదటిపేజీ తరువాయి)

సర్దార్ పిల్లలు, భార్య అనాథగా మారడం బాధాకరమన్నారు. అమాయకులను వేధిస్తూ రాక్షసుల్లా పీడిస్తున్న ఇలాంటి నాయకులను క్షమించరాదని ప్రజలు కూడా వీరి అరాచకాలను గమనిస్తున్నారని చెప్పారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చిన్న, మధ్య తరగతి కుటుంబాలు ఇండ్లు కట్టుకుంటే స్వాగతించామని... కానీ ఈ రోజుల్లో సోమవారం వచ్చిందంటే చాలు ప్రజావాణికి కాంగ్రెస్ పార్టీ నాయకులే వెళ్లి బిల్డింగులపై ఫిర్యాదులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ నిర్మాణదారుల వద్ద డబ్బులు దండుకోవడం చేస్తున్నారని మండిపడ్డారు.

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..

దుండిగల్, మే 30:

వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని మహిళ కొడుకును కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు ఓ ప్రబుద్ధుడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట, శ్రీనివాస నగర్‌లో నివాసముంటున్న బిలాల్‌కు అదే ప్రాంతానికి చెందిన మహిళతో వివాహేతర సంబంధం ఉంది. మహిళ కొడుకు సయ్యద్ డానిష్ తన వివాహానంతరం కుటుంబంతో కలిసి నగరంలోని బోరబండలో నివాసముంటున్నారు. కాగా బిలాల్ ఇప్పటికీ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తుండడంతో డానిష్ తరచూ మందలిస్తు వస్తున్నాడు. ఈ నేపథ్యంలో డానిష్ ను అడ్డు తొలగించుకునేందుకు బిలాల్ తన మిత్రులతో కలిసి పథకం రచించాడు. డానిష్ సైతం పథకం వేసి గాజులరామారంలోని బతుకమ్మ బండ వద్ద ఉన్న చెరువుగట్టు పై మందు తాగుదాం అంటూ బిలాలను ఆహ్వానించగా, బిలాల్ తన మరో మిత్రుడితో కలిసి వచ్చాడు. మద్యం తాగుతున్న విషయాన్ని కావాలని బయటకు తీసి గొడవపడ్డారు. తమతో తెచ్చుకున్న కత్తితో డానిష్‌ను విచక్షణ రహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేసుకుని.. కేసు పెట్టించుకుని!

సిటీలోనే ఉండిపోయేలా నైజీరియన్ల కొత్త వ్యూహం

డిపోర్టేషన్‌కు అడ్డంకిగా మారుతున్న వ్యక్తిగత కేసులు

సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ దందాలో నైజీరియన్లదే కీలకపాత్ర

సిటీబ్యూరో, మే 30 (నమస్తే తెలంగాణ): ''నైజీరియన్లను డిపోర్ట్ చేయడం చాలా ఇబ్బందిగా మారింది. వారు భారత్‌లోనే ప్రత్యేకంగా హైదరాబాద్‌లోనే ఉండడానికి కొత్తకొత్త మార్గాలు అన్వేషిస్తున్నారు. తమపై వ్యక్తిగత కేసులు పెట్టించుకుని వాటి ద్వారా ఆ కేసులు మూతబడేవరకు ఇక్కడే ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇది పోలీసులకు పెద్ద సవాల్‌లా మారింది. వారిని ఎలా బయటకు పంపాలో అర్థం కావడం లేదు''

ఇది నగర సీపీ సీవీ ఆనంద్ బహిరంగంగా చేసిన వ్యాఖ్య. నగరంలో నైజీరియన్లు తిష్ట వేసి ఎక్కడకు పోకుండా చేస్తున్న దందాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు ప్రయత్నించినా వారి పన్నాగాలతో ఇక్కడే ఉండిపోతున్నారని ఆనంద్ స్వయంగా చెప్పారు. హైదరాబాద్‌లో ఎక్కడ డ్రగ్స్ ముఠాలు పట్టుబడినా వారి మూలాలు మాత్రం నైజీరియన్‌ల వద్దనే ఉంటున్నాయి. ఇటీవల కాలంలో సుమారు 50 మందికి పైగా నైజీరియన్లను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి ఉంటారు. అయితే ఎండీపీఎస్ చట్టాల్లో ఉన్న లోపాల కారణంగా నిందితులకు సులువుగా బెయిల్ వస్తున్నది. దీంతో బయటకు వచ్చి మళ్లీ దందాలకు పాల్పడుతున్నారు. దీంతో వీరిని హైదరాబాద్‌లో ఉంచకుండా నైజీరియాకు డిపోర్ట్ చేయాలని పోలీసులు నిర్ణయించుకున్నా వారిపై అప్పటికే ఉన్న కేసుల కారణంగా సాధ్యపడడం లేదు. ఇప్పటివరకు పదిమందికి పైగా నైజీరియన్లను హైదరాబాద్ నుంచి పంపించేశారు. హైదరాబాద్‌నగరంలోని పలు ప్రాంతాల్లో నైజీరియన్లు నివసిస్తున్నారు. మెహదీపట్నం, లంగర్ హౌజ్, సన్‌సిటీ, గచ్చిబౌలి ప్రాంతాల్లో వీరు ఎక్కువగా ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిలో కొందరు అక్రమ మార్గంలో వచ్చిన వారు కూడా ఉన్నారు. అయితే వీరు ఇక్కడ ఎక్కువగా సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ దందా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వారిని నైజీరియాకు తిరిగి పంపించే ప్రయత్నాలు చేస్తున్నారు. వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉండి డ్రగ్స్ అమ్ముతున్న వ్యక్తులు, నకిలీ పాస్‌పోర్టులతో వచ్చిన వారిని గుర్తించి పంపిస్తున్నామని అధికారులు చెబుతున్నా సిటీలో నైజీరియన్ల చైన్ కొనసాగుతూనే ఉంది. ప్రతీ డ్రగ్ అరెస్ట్‌లో మూలాలు మాత్రమే నైజీరియన్లవే ఉంటున్నాయనేది వాస్తవం.

పెళ్లి చేసుకుంటారు.. వేధింపుల కేసులు పెట్టించుకుంటారు..

తమను హైదరాబాద్ నుంచి డిపోర్ట్ చేయకుండా ఉండేందుకు నైజీరియన్లు కొత్త మార్గాలు ఎంచుకుంటున్నారు. హైదరాబాద్‌లోనే ఉండేలా కొత్తగా పెళ్లిళ్ల పేరుతో డ్రామా మొదలు పెట్టారు. లోకల్‌గా ఒక అమ్మాయిని వివాహం చేసుకుని వారితో కొన్నిరోజులు గడిపి ఆ తర్వాత ఆ అమ్మాయితో వేధింపుల కేసు పెట్టించుకుని జైలుకు వెళ్తున్నారు. తిరిగి బయటకు వచ్చి కేసులు నడుస్తుండడంతో ఇక్కడే ఉంటున్నారు. వారిపై కేసులు ఉండడంతో డిపార్టేషన్ ప్రక్రియ చాలా ఇబ్బందిగా మారుతోంది. ఇలా ఎనిమిది మందికి పైగా సిటీలో ఉంటున్నట్లు సమాచారం. వీరిపై 498 కేసులు ఉండడంతో ట్రయల్ పూర్తయి కేసు క్లోజ్ అయ్యే వరకు బయటకు పంపించే పరిస్థితి లేదు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్)చట్టం ఉల్లంఘించే విదేశీయులను మన దేశం బహిష్కరించవచ్చు. దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించడం, వీసా గడువు ముగిసినా ఇక్కడే ఉండి తీవ్రమైన నేరాలకు పాల్పడడం వంటివి చేస్తే బహిష్కరణ అస్త్రాన్ని వాడవచ్చు. కానీ విదేశీయులపై హైదరాబాద్‌లో కేసులు నమోదైతే వారిని పంపించడం చాలా కష్టం ఇదే అదునుగా నైజీరియన్లు కొత్త మార్గాల్లో కేసుల్లో ఇరికి ఇక్కడే ఉంటున్నారు.

కేసులు పెట్టకుండా సొంత ఖర్చుతో డిపోర్టేషన్..!

హైదరాబాద్ నగరంలో దాదాపు 2500 మంది నైజీరియన్‌లు ఉండగా వారిలో 750 మందికి వీసా గడువు ముగిసినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల కాలంలో కొకైన్, హెరాయిన్, ఎండీఎంఏ పిల్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలను తరలిస్తూ నైజీరియన్లు పట్టుబడుతున్నారు. వీరిలో ఎక్కువమంది స్టూడెంట్ వీసాలపై ఉన్నట్లుగా పోలీసులు గమనించి వారిని తిరిగి నైజీరియాకు డిపోర్ట్ చేస్తేనే డ్రగ్స్ దందాకు కొంతమేరకు చెక్ పెట్టవచ్చని భావించారు. అయితే వారిపై కేసులు నమోదు చేయకుండా వారి దేశాలకు అప్పగించేందుకు హైదరాబాద్ పోలీసులు నిర్ణయించి ఆ దిశగా పదిమంది వరకు నైజీరియన్లను డిపోర్టేషన్ చేశారు. ప్రధానంగా డిపోర్టేషన్ సమయంలో నైజీరియన్లను వారి దేశాలకు పంపడం పోలీసులకు తలనొప్పిగా మారింది. డిపోర్టేషన్ చేసే సమయంలో వారికి సంబంధించిన ఫ్లైట్ టికెట్లను కూడా హైదరాబాద్ పోలీసులే కొనుగోలు చేస్తున్నట్లు ఒక పోలీస్ అధికారి చెప్పారు. కొన్ని సందర్భాల్లో మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు ఒక్కొక్క నైజీరియన్‌కు టికెట్ బుక్ చేసి పంపించిన సందర్భాలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

ఫసియుద్దీన్.. ఓ మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సామాన్యులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని పిటిషన్‌లో తెలిపారు. స్థానికంగా ఓ మాఫియాలా మారి సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతూ కార్పొరేటర్ ఫసియుద్దీన్ ప్రజలు ఇండ్లు కట్టుకుంటూ ఉంటే..ఎక్కడ పడితే అక్కడ వాలిపోయి రౌడీ మామూళ్లు వసూలు చేసుకుంటున్నాడని తెలిపారు. ఆయన వేధింపులు తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకుడు సర్దార్ ఇంటి మూడో అంతస్తుపై నుంచి దూకి సర్దార్ ఆత్మ హత్య చేసుకున్నట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు బాబా ఫసియుద్దీన్, అతని భార్య హబీబా సుల్తానా, కార్పొరేటర్ పీఏ సప్తగిరిలపై.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించాలంటూ జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను న్యాయవాది రామా రావు ఇమ్మానేని తన పిటిషన్‌లో అభ్యర్థించారు.కాగా జాతీయ మానవ హక్కుల కమిషన్ ఈ పిటిషన్‌ను కేసు నెంబర్ 12386/ఐ.ఎన్./2025 గా నమోదు చేసింది. త్వరలోనే విచారణ చేపట్టనుంది.

17 మంది ప్రాణాలు తీసింది

ప్రభుత్వ నిర్లక్ష్యమే..

(మొదటిపేజీ తరువాయి)

వసతులు లేని అంబులెన్స్‌లు.. పట్టించుకోని ప్రభుత్వ వైద్యులుగుల్జార్ హౌస్ ప్రమాద తీవ్రతకు కనీసం 10 నుంచి 20 అంబులెన్స్‌లు రావాల్సి ఉండగా నామమాత్రంగా వచ్చాయని సంతోషి గుప్తా ఆరోపించారు. వచ్చిన అంబులెన్సుల్లో ఆక్సిజన్ వ్యవస్థ లేదని, వారి వద్ద మాస్కులు కూడా లేవన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లాలని ఎంత వేడుకున్నా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ముగ్గురు చిన్నారులను ఉస్మానియా దవాఖానలో చేర్పించి వెళ్లిపోయారన్నారని, వారు అప్పటికి ఊపిరి తీసుకుంటున్నారని ఆమె తెలిపారు. ఉస్మానియా డాక్టర్లు మాత్రం పోలీసులు వచ్చి చెప్పేదాకా, ఎఫ్ఐఆర్ కాపీ లేనిదే చికిత్స ప్రారంభించమని తేల్చేశారని వాపోయారు. తన కుమారుడు ఓ వైద్యాధికారి కాళ్లు పట్టుకుని బతిలాడినా కనికరించలేదని కన్నీటి పర్యంతమయ్యారు. సకాలంలో చికిత్స అందకపోవడం వల్లనే దవాఖానకు తీసుకొచ్చిన ముగ్గురు చనిపోయారని ఆరోపించారు. ఘటనాస్థలం నుంచి దవాఖానకు తరలించే క్రమంలో క్షతగాత్రులు కదలకుండా ఉండేందుకు అంబులెన్స్‌లోని బెడ్స్‌కు కనీసం బెల్టులు కూడా సరిగా లేవన్నారు. వైద్యాధికారులు, అంబులెన్స్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది చేసిన ఆలస్యం వల్ల యశోద దవాఖానకు తీసుకెళ్లిన ఎనిమిది మంది క్షతగాత్రులు కూడా ప్రాణాలు కోల్పోయారని ధ్వజమెత్తారు. పక్క ఇంట్లో నుంచి ప్రమాదం జరిగిన ఇంట్లోకి ప్రవేశించి బాధితులను కాపాడే అవకాశం ఉన్నా ఫైర్ సిబ్బంది ఆ దిశగా చర్యలు తీసుకోలేదని, కాలయాపనతో, నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. 17 మంది చావుల వెనుక ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యమే ఉందని మండిపడ్డారు. అగ్ని ప్రమాదం కంటే వారిని కాపాడే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం వల్లే చనిపోయారని నిట్టూర్చారు. అధికారులు విడుదల చేసిన ప్రకటనలన్నీ పూర్తి వాస్తవాలని కొట్టిపారేశారు. మరో 20 రోజుల్లో పుట్టినరోజు జరుపుకోవాల్సిన తన కుమార్తె హర్షిత ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయిందని సంతోషి గుప్తా కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనలో ప్రభుత్వం, ప్రభుత్వ వ్యవస్థలన్నీ విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పరిహారం అందలేదు.. ఇచ్చిన మాకు అవసరం లేదు..

గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తామన్న పరిహారం ఇంతవరకు రాలేదని సంతోషి గుప్తా తెలిపారు. తమకు న్యాయం చేయని ప్రభుత్వాలు ఇచ్చే పరిహారం అవసరం లేదని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా క్షతగాత్రుల ప్రాణాలను కాపాడాల్సిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుని తమ లాంటి పరిస్థితి మరే కుటుంబానికి రాకుండా ఆపాలని వేడుకున్నారు. అగ్ని ప్రమాదం, సహాయక చర్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుమారుడు నితీశ్, అతుల్ అగర్వాల్, బెజిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం

★మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861. NT-325342

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325345

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం

★సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం: వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గంటలు నర్సులు, ఆయాలతో హోం & హోంనర్సింగ్. Peerzadiguda, Uppal. శ్రమ: 7901456214. NT-325272

BUSINESS OFFER

★Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740. NT-342951

BUSINESS OFFER

★Monthly income minimum investment safe and secure profit only. Serious people Call: 9000661815, 9959565385. NT-342973

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

PLOT FOR SALE

★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315

★Pay 50% Registration, EMI 2,500/- Monthly DTCP Layout Shadnagar 5,500/- per Sq.yd. Yadagirigutta, Shankarpally, Sangareddy, Choutuppal, Near Gajwel 4,000/- per Sq.yd. 8978181683. NT-330891

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456. NT-325330

HMDA PLOTS

★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899. NT-343034

LAND FOR SALE

★మన తెలంగాణ మరియు ఆంధ్ర రెండు తెలుగు రాష్ట్రాలలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో 1/2 (అర) ఎకరం కేవలం 12.50 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-343067

★LAND For SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas Near Tukkuguda. One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Nearby proposed 300 Ft. wide Green Field Road to upcoming 4th City. Ph: 9618537642. NT-343062

LAND FOR SALE

★4.5, 3.5, 1 మరియు 0.5 ఎకరాల వ్యవసాయ భూమి (బోర్‌వెల్ కలదు) షాబాద్ (మం), రంగారెడ్డి (డిస్ట్రిక్ట్) నందు అమ్మకానికి కలదు (క్లియర్ టైటిల్). Ph: 9014202792. NT-342964

FLAT FOR SALE

★Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529. NT-2155

★Masabtank Santhinagar, 3BHK, I FLR, E/F, 2230 & W/F 2350 Sft. 100% Vasthu, Sft. @ 8,500/-, Ready to Occupy: 9059415299, 7569211327. NT-343068

★Uppal Bus Depot, SV Rana Pratap Residency, East and West Facing 3BHK Flats for Sale. All Amenities and 100% Vastu. Call: 7997629999, 9182059734. NT-7470

HOUSE FOR SALE

★Villas for Sale: Tukkuguda Main Road, Ready to occupy. 4BHK, Home Theatre, 250 Sq.yds., 3718 Sft. Rs. 9,999/- per sft. (S.Pool, Club House, Car Charging Station, Badmintion Court: 9182757179. NT-342956

★Semi Commercial House 200 S.yds., East, 10 + years, G+1, 3000 Sft. # Suncity, Bandlaguda Jagir, 10 Mnts-Gachibowli. Price: 3 Cr. # Bank Loan. 9951710980, 7702104140. NT-325277

WANTED

★ప్రముఖ కార్పొరేట్ కం॥లో ఫిక్స్‌డ్ శాలరీపై వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ & రిసెప్షనిస్ట్ కా॥. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ must. ఏజ్: 18-35 సం॥లు. Qly: డిగ్రీ to PG Only. సంప్ర: 8179721155. NT-336375

CHANGE OF NAME

★I, G.NAMRATA VARMA, D/o. Ghanshyam Varma, R/o. 16-11-1/5/a/b, Maniyar Kunj, Saleemnagar Colony, Malakpet, Hyderabad-500 036, have Changed My Name to NAMRATA VARMA. NT-43473

CHANGE OF NAME

★I, RAHUL MARAMRAJU, S/o. Venkata Phani Raj Kumar Maramraju, R/o. H.No. 17-1-383/75, Flat No. 501, Amrutha Apartments, Vinay Nagar Colony, Saidabad, Hyderabad, Telangana-500 059. Changed My Name as RAHUL SHANDILYA MARAMRAJU, S/o. Venkata Phani Raj Kumar Maramraju. NT-350663

★I, Sri B.CHANDRA SHEKAR SHETTY, S/o. B.Satyanaryana, R/o. H.No. 41-32/A, Sanjaypuri Colony, Jagathgirigutta, Quthubullapur Mandal, Rangareddy District, Pin-500 037, Telangana. I submit that My Wife B.NAVANEETHA delivered a Male Child Namely BHEEMSHETTY SHOURYA born on 06-10-2021. But in My Child's Birth Certificate our Names have been mentioned wrongly by mistake. The correct details are as follows: Incorrect Name: Child Name: BHEEMSHETTY SHANMUKH. To be corrected as BHEEMSHETTY SHOURYA. NT-325344

★I, KAKI PRIYANKA, 11-2-96, 1st Floor, Bapu Nagar, Near